తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

కరీంనగర్ - నిజామాబాద్

రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి | పెద్దపల్లి | జగిత్యాల

శుక్రవారం 19 సెప్టెంబర్ 2025

పేజీలు : 8




# కేసీఆర్ పాలనలో రాష్ట్రం అవినీతిమయం

## కెసిఆర్ కుటుంబం పై మండిపడ్డ పిసిసి ప్రధాన కార్యదర్శి గజ్జెల కాంతం

○గ్యాంగ్ స్టర్ నయీం ఆస్తుల లెక్క ఏమైంది విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని కోరుతాం.

○కాళేశ్వరం అవినీతికి పాల్పడింది హరీష్ రావు అని కవిత అంటుంటే... ○ కేసీఆర్ అన్నింటికీ సూత్ర ధారి అని హరీశ్ రావు విచారణలో వెల్లడి.

○బిఆర్ఎస్ 3వ సారి అధికారంలోకి వస్తె రాష్ట్రాన్ని అమ్మేసే వాళు:పిసిసి ప్రధాన కార్యదర్శి గజ్జెల కాంతం..

**కరీంనగర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 18 (జనంసాక్షి):** స్వయాన కెసిఆర్ కూతురు కవిత, నాటి ఇరిగేషన్ మంత్రి హరీష్ రావు ద్వారా కాళేశ్వరంలో అవినీతి జరిగిందని ... దోచుకున్నది వాస్తవమే అని చెపుతున్నదని పిసిసి ప్రధాన కార్యదర్శి గజ్జెల కాంతం గురువారం ఆర్ & బి గెస్ట్ హౌస్ లో విలేఖర్ల సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా పిసిసి ప్రధాన కార్యదర్శి గజ్జెల కాంతం మాట్లాడుతూ... మరోపక్క కేసీఆర్, కేటీఆర్ లక్ష కోట్లు కాళేశ్వరం సొమ్ము కాజేశారని కమీషన్ ముందు హరీష్ రావు ఒప్పుకున్నారని ఈ విధంగా ఆ కుటుంబం బయటపెట్టిన విషయాలపై ప్రభుత్వం విచారణ చేస్తుందన్నారు. కేసీఆర్ పాలనలో అన్ని శాఖల్లో అవినీతి, దోపిడీ జరిగిందని హైదరాబాదులో చుట్టూ 30వేల ఎకరాల భూమి, రాష్ట్ర వ్యాప్తంగా 5లక్షల ఎకరాల ప్రభుత్వ భూమి ఆంధ్ర బడా బాబులకు బినామీల పేరుపై రాసిచ్చారన్నారు. ఈ పరిస్థితుల్లో బిఆర్ఎస్ పార్టీ ఉంటుందా ఆ పార్టీ నేతలు ఆలోచించుకోవాలని, నయీం ను కేసీఆర్ ఎన్కౌంటర్ చేయించిన



తరువాత అతని దగ్గర ఉన్న 2 వేల ఎకరాల భూమి ఏమైందో , 2 వేల కోట్ల రూపాయలు ఎక్కడికి పోయాయో లెక్క చెప్పలేదని దీనిపై విచారణ జరిపించాలని మేము ముఖ్యమంత్రి ని కోరుతామన్నారు. నయీం ఆస్తులను కేసీఆర్ ఖాజానాలో జమ చేశారని, స్వాధీనం చేసుకున్న సొమ్ము జాడ లేకుండా పోయిందని, దీనిపై నాడు కేసీఆర్, కేటీఆర్ ఎందుకు ప్రజలకు పత్రికా ముఖంగా చెప్పలేదన్నారు. దీనిపై హైదరాబాద్ లో మీడియా ముందు చెబుతామని కొత్త సచివాలయం నిర్మాణంలో భాగంగా, పాత సచివాలయం కూల్చి నప్పుడు మీడియాను లోపలికి అనుమతించలేదని, బీహార్, ఉత్తర ప్రదేశ్ ప్రాంతాల నుండి కూలీలను తీసుకు వచ్చి తవ్వ కాలు జరిపినప్పుడు, నవాబుల కాలంలో సమత బ్లాక్ వెనుక ఉన్న స్వర్గంలో దాచిపెట్టిన వజ్రాలు, బంగారం నాణాలు బయట పడ్డాయని పోలీస్ అధికారి రాధా కిషన్ రావు, డా.వెంకన్న సమక్షంలో

# ఉచిత చేప పిల్లలను పంపిణి చేయాలి

### మంత్రి శ్రీధర్ బాబు కు మంత్రికి వినతి పత్రం

### అందజేసిన జిల్లా డైరెక్టర్ పోతరవేని క్రాంతి



మంథని, (జనంసాక్షి) : తెలంగాణ ప్రభుత్వం మత్స్యకారుల కోసం అందించే ఉచిత చేప పిల్లల పంపిణీ ఆలస్యం అవుతున్నందున మత్స్యకారులు ఆందోళన చెందుతున్నారని త్వరగా చేప పిల్లల పంపిణీ జరిగేలా చూడాలని, లేనిపక్షంలో నగదు బదిలీ చేపించాలని, అలాగే మత్స్యకారులకు నూతన పథకాలు పెట్టి ఆర్థికంగా ప్రోత్సహిం చాలని కోరుతూ గురువారం హైదరాబాద్ లోని మినిస్టర్స్ క్వార్టర్స్ లో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ను పెద్దపల్లి జిల్లా మత్స్యపరిశ్రామిక సంఘం డైరెక్టర్, మంథని మత్స పారిశ్రామిక సంఘం అధ్యక్షులు పోతార వేణి క్రాంతి కుమార్ కలిసి వినతి పత్రం అందజేశారు.

## అండర్ 17 క్రికెట్ లో ప్రతిభ కనబరిచిన శ్రీ భాషిత విద్యార్థి



**ఆర్మూర్, సెప్టెంబర్ 18 (జనంసాక్షి):** ఆర్మూర్ పట్టణంలోని శ్రీ భాషిత పాఠశాలకు చెందిన ఎం శసున్ (ఎనిమిదో తరగతి ) విద్యార్థి ఆగస్టులో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ 50 బాల్స్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో,50 బాల్స్ క్రికెట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అనుబంధంగా, ఇంటర్నేషనల్ మాన్ కౌన్సిల్, ఫెడరేషన్ ఆఫ్ ఆసియా గుర్తింపు పొందిన తిరుపతి తుంగగిరి సమీపంలోని వై.ఎస్.ఆర్. క్రికెట్ గ్రౌండ్ లో జాతీయ స్థాయి పోటీలో పాల్గొన్నారు. జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తూ క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ,ప్రతిభను ప్రదర్శించిన ఏం.శసున్ ను కరస్పాండెంట్ పోలపల్లి సుందర్,ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు, విద్యార్థులు,ఆనందం వ్యక్తం చేస్తూ విద్యార్థిని అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ యువతలో క్రీడా స్ఫూర్తి పెంపొందించడానికి ఇలాంటి పోటీలు ఎంతో దోహదపడతాయని, భవిష్యత్తులో ఇంకా ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.

### ప్రభుత్వ పాఠశాలలో చదివే పదవ తరగతి

## విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ..

**గంభీరావుపేట సెప్టెంబర్ 18 (జనం సాక్షి):** సి ఎస్ ఆర్ నిధులతో మోడీ గిఫ్ట్ కానుకగా కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదినం సందర్భంగా ప్రభుత్వ బడిలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా 20,000 సైకిళు పంపిణీ లో భాగంగా గురువారం రోజు రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని దమ్మన్నపేట ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 18 మంది విద్యార్థినీ విద్యార్థులకు బిజెపి మండల అధ్యక్షుడు రమేష్ ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్ రావు, అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేసి సైకిళ్లు పంపిణీ చేశారు, కోడె రమేష్ మాట్లాడుతూ , బండి సంజయ్ కుమార్ విద్యార్థులందరూ మంచి ఉత్తీర్ణతను సాధించి రిటర్న్ గిఫ్ట్ గా ఇయ్యాలని కోరారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తల్లిదండ్రులు బిజెపి నాయకులు గంట అశోక్ రాజేందర్ రెడ్డి మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు వజీత్ హుస్సేన్ ప్రధాన కార్యదర్శులు మలేష్ యాదవ్ విగ్నేష్ గౌడ్ ఉపాధ్యక్షులు నర్సింలు మోహన్ డాక్టర్ సత్యనారాయణ సర్వోత్తమ్ చంద్రం యాదవ్ పూల్య నాయక్ మహేష్ యాదవ్ దేవరాజు దేవేందర్ నాయక్ భాస్కర్ సత్యం దేవా గౌడ్ నవీన్ రాజేష్ పాల్గొన్నారు.




అల్ఫోర్స్ మహిళా కళాశాలలో నెలసరి ఆరోగ్య పరిశుభ్రత అవగాహన కార్యక్రమం 8


## పోషణ మాసం కార్యక్రమం ప్రారంభోత్సవం , పోషణ్ భీ! పడాయి భీ 3వ రోజు శిక్షణ ముగింపు భాగంలో...

**రాయికల్ సెప్టెంబర్18 (జనంసాక్షి ):** రాయికల్ మండలంలోని రాయికల్ సెక్టార్ ఇటిక్యాల్ సెక్టార్ అల్లీపూర్ సెక్టర్ మరియు తాటిపల్లి సెక్టార్ అంగన్వాడీ టీచర్స్ రాయికల్ మండల ప్రజా పరిషత్ ఆఫీసు లో పోషణ భీ – పడాయి భీ 3వ రోజు శిక్షణ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక అవసరాలు గల పిల్లలు (దివ్యంగా పిల్లలు) గురించి నవచేతనలో దివ్యంగా పిల్లలను ఎన్ని రకాలుగా విభజించవచ్చు. పుట్టిన పిల్లలను ముందుగానే వికలాంగత్వం ఎలా గుర్తించాలి అనే విషయాలు అన్ని కూడా ప్రొజెక్టర్ ద్వారా పిపిటి మరియు వీడియోలు చూపించి టీచర్స్ అందరికి అర్థం అయ్యేటట్లు చెప్పడం జరుగుతుంది అని తెలపడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల పరిషత్ అధికారి చిరంజీవి, ఎంపీఓ సుష్మ, మరియు ఐ ఈ ఆర్ పి జగిత్యాల ప్రాజెక్ట్



సిడిపిఓ మమత, ఏ సి డి పి ఓ సనా సుల్తానా సూపర్వైజర్ పద్మావతి, లావణ్య ,సువర్ణ, రాధ, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

# ఆదిశ్రీనివాస్ గారి జన్మదిన వేడుకలు



ఉమ్మడి మేడిపల్లి, సెప్టెంబర్18(జనంసాక్షి): భీమారం మండలం ఒడ్యాడ్ గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, టీపీసీసీ గల్ఫ్ కన్వీనర్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గారి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేయడం జరిగింది. అనంతరం నాయకులు మాట్లాడుతూ పెద్దలు ఎమ్మెల్యే ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని అలాగే ఆ దేవుని ఆశీస్సులు ఎల్లవేళలాఉండాలని,మార్కెట్కమిటీవైస్చైర్మన్ కార్యకర్తలు తదిరులు వేడుకున్నారు.

# గంభీరావుపేటలో ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలు



**గంభీరావుపేట సెప్టెంబర్ 18 (జనం సాక్షి):** గంభీరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హమీద్ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ సభ్యులు ఆది శ్రీనివాస్ చిత్రపటానికి క్షీరాభిషేకం జరిపి టపాసులు కాల్చి స్వీట్లు పంచుకున్నారు, హమీద్ మాట్లాడుతు ఈ ప్రాంత అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం నిత్యం పనిచేస్తు, వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర దేవస్థానము భక్తులకు మరింత సౌకర్యవంతంగా ఉండేలా కృషి చేశారు మంచి ఆలోచనతో నిత్యం భక్తులకు ఎలాంటి అసౌకర్యంకల గకుండా ఎంతో ఉన్నతంగా తీర్చి దిద్దాలని పరితపించే మహా నేత మన శ్రీనన్న అంటు కొనియాడారు, మరియు ఈ ప్రాంత ఈ రాష్ట్ర ప్రజల అభిష్టానుశారంగా నిత్యం ప్రజల మధ్యే ఉంటూ వారి కష్ట సుఖాలను పాలుపంచుకుని ప్రజలను ఆదుకునేందుకు తనదైన శైలిలో ఎన్నో సేవలు అందించిన మంచి మనసున్న మాహా రాజు మన శ్రీనన్న వారికి శ్రీ రాజరాజేశ్వర స్వామి కృపతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆశీర్వాదాలతో ఎప్పుడు సంతోషంతో ఆయురారోగ్యాలతో మునుముందు రాజకీయపరంగా ఇంకా ఎన్నో పదవులు అధిరోహిం చాలని గంభీరావుపేట మండల ప్రజల తరపున కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యుల తరపున మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము అని ఆది శ్రీనివాస్ కి ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు,ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు , పెద్దలు పార్టీ సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆయిల్ బాల్స్‌తో.. దోమల నివారణ

## వినియోగించని వస్తువులో నీటి నిల్వ ఉండరాదు

## వైద్యులు డాక్టర్ వొడ్నాల రజిత



**రాయికల్ సెప్టెంబర్ 18(జనం సాక్షి):** వర్షాకాలం దృష్ట్యా మురికి గుంతల్లో నీటి నిలువ ప్రాంతాల్లో దోమలు వృద్ధి చెంది ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదం ఉన్న దృష్ట్యా ఆయిల్ బాల్స్ తో దోమలను నివారించవచ్చని స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ వొడ్నాల రజిత అన్నారు. గురువారం రాయికల్ యువ చైతన్య యూత్ ఆధ్వర్యంలో పట్టణంలోని మాదిగ కుంట,వీరాపూర్,క్లబ్ రోడ్డు లోని నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో ఆయిల్‌బాల్స్ వదిలే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం కురుస్తున్న వర్షాల వల్ల మురుగు కాల్వలు, చెరువులు,కుంటల్లో నీరు చేరిందని మురుగునీరు ఉండడం వల్ల దోమలు వాటిని ఆవాసంగా మలుచుకోనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాల్లో, వినియోగించని వస్తువులలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. దోమల వల్ల వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్న దృష్ట్యా ప్రత్యేకంగా ఊక, ఇంజన్ ఆయిల్‌తో ఆయిల్‌బాల్‌లు తయారు చేసి నిల్వ ఉన్న నీటిలో వదిలి వేయడం వల్ల లార్వా దశలోనే వాటి నుంచి వెలువడే నూనె నీటి ఉపరితలంపై ఒక పొరలా ఏర్పడి దోమ లార్వాలకు ఆక్సిజన్ అందకుండా చేస్తుందని అన్నారు. తద్వారా దోమలు పెరగడం ఆగిపోయి, డెంగ్యూ, మలేరియా వంటి విష జ్వరాల వ్యాప్తిని నియంత్రించవచ్చు సూచించారు. ప్రజల ఆరోగ్యం కోసం దోమలు వృద్ధి చెందకుండా ఆయిల్ బాల్స్ తయారుచేసి నీటి కుంటలో వదిలిన యువ చైతన్య యూత్ సభ్యులను వైద్యులు,అధికారులు,పట్టణ ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో యువ చైతన్య యూత్ సభ్యులు వాసం రవికాంత్,పుర్రె శ్రీధర్,మచ్చ శేఖర్,వాసం రాజేందర్, మోసరపు సంతోష్, రాంచంద్రం,కొండవత్తిని శ్రీధర్,తుంపేట రాజేష్,రాంబాబు,నాయిని మహేష్,రమణ,చిలివేరి దేవరాజం,కడార్ల తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో సుమారు 150 మంది ఈపీ ఆపరేటర్లకు పదోన్నతులు

## సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశంపై ఉత్తర్వులు జారీ



**గోదావరిఖని, జనంసాక్షి:** ఓపెన్ కాస్ట్ గనుల్లో పనిచేస్తున్న అర్హత గల ఈపీ ఆపరేటర్లకు ఎక్స్ కవేషన్ కేటగిరీ-డి నుండి ఎక్స్ కవేషన్ కేటగిరీ-సి కి మరియు ఎక్స్ కవేషన్ కేటగిరీ-సి నుండి ఎక్స్ కవేషన్ కేటగిరీ-బి కి త్వరలో పదోన్నతులు లభించనున్నాయి. వీటివలన సింగరేణి వ్యాప్తంగా సుమారు 150 మంది ఆపరేటర్లు ఈ ప్రమోషన్లు పొందనున్నారు. ఎక్స్ కవేషన్ కేటగిరీ-డి లో రెండు సంవత్సరాలు పూర్తి చేసిన ఆపరేటర్లకు ఎక్స్ కవేషన్ కేటగిరీ-సి ప్రమోషన్ ఇవ్వడానికి అలాగే ఎక్స్ కవేషన్ కేటగిరీ-సి లో మూడు సంవత్సరాల సర్వీసు పూర్తి చేసిన ఆపరేటర్లకు ఎక్స్ కవేషన్ కేటగిరీ-బి కి పదోన్నతులను ఇవ్వటానికి యాజమాన్యం అంగీకరించింది. ఖాళీలతో సంబంధం లేకుండా ఈ ప్రమోషన్లు ఈ ఒక్కసారి మాత్రమే కల్పించాలని నిర్ణయించారు. ఈ మేరకు సంస్థ సీఎండీ శ్రీ ఎన్.బలరామ్ ఆదేశాల మేరకు గురువారం ఉత్తర్వులు విడుదల చేశారు. ఇటీవల జరిగిన 38వ సీఎండీ స్థాయి మరియు 50వ డైరెక్టర్ (పా) స్థాయి నిర్మాణాత్మక సమావేశంలో గుర్తింపు కార్మిక సంఘం ఇచ్చిన ప్రతిపాదనపై సుదీర్ఘంగా చర్చించి సానుకూల నిర్ణయం తీసుకున్నారు. గతంలో ఈపీ ఆపరేటర్లు ఎక్స్ కవేషన్ కేటగిరీ-డి లో 2 సంవత్సరాలు పనిచేసిన తర్వాత ప్రాక్టికల్ పరీక్ష మరియు అసెస్మెంట్ నివేదికలో అర్హత సాధించినట్లయితే వారికి ఎక్స్ కవేషన్ కేటగిరీ%-%డి నుండి ఎక్స్ కవేషన్ కేటగిరీ-సి కి ఖాళీలను బట్టి ప్రమోషన్ లను కల్పిస్తుండేవారు. అలాగే ఎక్స్ కవేషన్ కేటగిరీ-సి లో 3 సంవత్సరాలు పనిచేసి ప్రాక్టికల్ పరీక్ష మరియు అసెస్మెంట్ నివేదికలో అర్హత సాధించినట్లయితే వారికి ఎక్స్ కవేషన్ కేటగిరీ-సి నుండి ఎక్స్ కవేషన్ కేటగిరీ-బి కు ఖాళీలు ఏర్పడినప్పుడు పదోన్నతులను కల్పించే వారు. ఈ అంశంపై యాజమాన్యం స్పందించి ఒక అధ్యయన కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ వారు ఈ అంశంపై చర్చించి ఒక నివేదికను సమర్పించారు. ఈ నివేదిక పరిశీలించిన అనంతరం సంస్థ ఛైర్మన్ %ఛ% మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎన్.బలరామ్ ఈ ఒక్క సారికి ఖాళీలతో సంబంధం లేకుండా కంపెనీ నియమ నిబంధనలను అనుసరించి ప్రమోషన్లు ఇవ్వటానికి అంగీకరించడం జరిగింది. దీని ప్రకారం మార్చి 2025 లేదా సెప్టెంబర్ 2025 నాటికి ఈపీ ఆపరేటర్ ఎక్స్ కవేషన్ కేటగిరీ-డిలో 2 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసిన ఈపీ ఆపరేటర్లు అందరికీ ఈపీ ఆపరేటర్ ఎక్స్ కవేషన్ కేటగిరీ-సి ప్రమోషన్ ఇవ్వనున్నారు. ఈపీ ఆపరేటర్ ఎక్స్ కవేషన్ కేటగిరీ-సి లో 3 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసిన ఈపీ ఆపరేటర్లందరికీ ఈపీ ఆపరేటర్ ఎక్స్ కవేషన్ కేటగిరీ-బి గా పదోన్నతి కల్పించనున్నారు. అయితే వీరు ప్రాక్టికల్ పరీక్ష మరియు అసెస్మెంట్ నివేదికలో అర్హత సాధించవలసి ఉంటుంది. ఈ నిర్ణయం వల్ల సింగరేణి మొత్తం మీద సుమారు 150 మంది ఈపీ ఆపరేటర్లకు ప్రమోషన్లు లభించనున్నాయి.

# డీజేఎఫ్ జాయింట్ సెక్రెటరీగా నాగండ్ల

## జర్నలిస్టుల సమస్యలపై ప్రజాక్షేత్రంలో పోరాడుతా

**గోదావరిఖని, జనంసాక్షి :** డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (డీజేఎఫ్) జాయింట్ సెక్రెటరీగా డాక్టర్ రవికుమార్ నాగండ్ల ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల అభినందనలు వ్యక్తం అవుతున్నాయి. ఈ మేరకు గురువారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఎన్నిక అనంతరం ఆ ఫెడరేషన్ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి కార్యవర్గ సభ్యులు అందరూ కలిసి ఘనంగా సత్కరించారు. సత్కారం అందుకున్న రవికుమార్ మీడియాతో మాట్లాడుతూ...... జర్నలిస్టుల సమస్యలపై ప్రజాక్షేత్రంలో పోరాడుతానని అని అన్నారు. ప్రభుత్వంతో సంప్రదింపులు చేస్తూ పరిష్కరించేస్తా అని తెలిపారు. ప్రతి జర్నలిస్టుకు ప్రభుత్వం పదిలక్షల ఇన్సూరెన్స్(ప్రమాద బీమా) ఇవ్వాలి అని డిమాండ్ చేశారు. ఉచిత బస్ పాస్, 75% రిజర్వే షన్ తో దేశమంతా తిరిగే విధంగా ట్రైన్ పాస్ ఇవ్వాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ప్రతి జర్నలిస్టుకి అవసరం మేర ఇంటి నిర్మాణం కొరకు 100% సబ్సిడీతో 5 లక్షల రుణాలు మంజూరు చేయాలని కోరారు. జర్నలిస్టుతో పాటు తన కుటుంబానికి సైతం కార్పొరేట్ ఆసుపత్రుల్లో సైతం ఉచితంగా వైద్యం అందించే హెల్త్ కార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు. త్వరలోనే డిజెఎఫ్ డిమాండ్లన్నింటినీ జిల్లా మంత్రులకు,ఎమ్మెల్యేలకు మెమోరాం డంగా సమర్పిస్తామని అన్నారు.



# తేనెటీగల పెంపకం తయారు చేయు విధానము



**గోదావరిఖని, జనంసాక్షి :** సింగరేణి సేవా సమితి రామగుండం ఏరియా 1 ఆధ్వర్యంలో మనాబ్ కళ్యాణ్ వెల్ఫేర్ సొసైటీ అనే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలోతేనెటీగాల పెంపకం తేనే తయారు చేయు విధానం, తినే టీగల కిట్లు, వాటికి సంబం దించిన బాక్స్ లు, రక్షణ శిరస్త్రాలు, చేతి తొడుగులు ఇతర పరికరాలు శిక్షణ తదుపరి ఇవ్వబడును ఇట్టి వాటిలో ఎంపిక చేసిన 100 మందికి మాత్రమే ఉచితంగా శిక్షణ ఇచ్చి మెలకువలు నేర్పిస్తారు. కొత్తగా బిజినెస్ రంగం ఎంచుకునే వారికి ఇది ఎంతో లాభదాయకమైనది. పెద్దగా శ్రమ పెట్టుబడి అవసరం కూడా అవసరం లేదు నేర్చుకొనుటకు ఆసక్తి గల మహిళా అభ్యర్థులు మాత్రమే దరఖాస్తుల కొరకు సింగరేణి సేవా సమితి ఆర్జీ. 1 జియం కార్యలయం వచ్చి ఆధార్, కార్డు, చదువుకున్న సర్టిఫికెట్, 2 ఫొటోలతో దరఖా స్తులు 25.09.2025 లోగా ఇవ్వాలని జిఎం డి లలిత్ కుమార్ పేర్కొన్నారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు అల్లీపూర్ విద్యార్థి ఎంపిక



**రాయికల్ సెప్టెంబర్18 (జనం సాక్షి):** ఇటీవల జగిత్యాల జిల్లాలోని వివేకానంద మినీ స్టేడియంలో జరిగిన జిల్లాస్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి ఈ నెల 25వ తేదీ నుంచి 28వరకు నిజామాబాద్ జిల్లా లో జరిగే రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలలో పాల్గొనుచున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోరండ్ల కిరణ్ తెలిపారు. ఎంపికైన విద్యార్థి సిహెచ్.మనోజ్ ను పిడి కృష్ణ ప్రసాద్, ఉపాధ్యాయులు,గ్రామపెద్దలు అభినందించారు.

## బొగ్గు పెన్షనర్లకు సెప్టెంబర్ పెన్షన్ ముందస్తుగా చెల్లించాలి

**గోదావరిఖని, జనంసాక్షి :** దేశంలో దేవి నవరాత్రుల పండుగ, తెలంగాణలో బతుకమ్మ పండుగలు ఘనంగా జరుపుకోవడం ఒక సంప్రదాయం. ఈ పండుగ సెలవులు 28 సెప్టెంబర్ 2025 నుంచి 2 అక్టోబర్ 2025 వరకు ఉన్నాయి. ఇందులో దుర్గా పూజ , 4వ శనివారం, ఆదివారం ,గాంధీ జయంతి రోజులలో బ్యాంకులకు వరసగా ఎనిమిది సెలవులుగా నిర్ణయించారు. 3 అక్టోబర్,4 అక్టోబర్ తేదీలలో మాత్రమే బ్యాంకులు తెరచి ఉంటాయి. ఈ సెలవుల దృష్ట్యా పెన్షనర్లు పండుగ రోజులలో వారి అవసరాలు తీర్చుకోవడానికి, పండుగ సంబరాలు జరుపుకుంటారు. కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ అధికారుల సౌలభ్యం ప్రకారం సెలవులకన్నా ముందే బ్యాంకులలో పెన్షన్ జమ చేయడం వలన ఐదు లక్షల బొగ్గు పెన్షనర్లు కుటుంబాలలో పండుగ వాతావరణం కల్పించాలని కోల్ ఇండియా, సింగరేణి కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ అధికారులను వేడుకుంటున్నారు.

# లాభాలు ప్రకటించి 35 శాతం వాటా త్వరగా చెల్లించాలి



**గోదావరిఖని, జనంసాక్షి :**సింగరేణి లో 2024-2025 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన వాస్తవ లాభాలను ప్రకటించి 35 శాతం వాటా త్వరగా చెల్లించాలని, స్ట్రక్చర్ సమావేశాల్లో యాజమాన్యం అంగీకరించిన డిమాండ్ల పై సర్క్యులర్ లు జారీ చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 19 న సింగరేణి వ్యాప్తంగా అన్ని జనరల్ మేనేజర్ కార్యాలయాల వద్ద ఏఐటియుసి ఆధ్వర్యంలో ధర్నాలు నిర్వహించి యాజమాన్యం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి పిలుపునిచ్చిందని, కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని ఆర్జీ వన్ జనరల్ మేనేజర్ కార్యాలయం వద్ద జరిగె ధర్నా ను జయప్రదం చేయాలని ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం లు కార్మిక వర్గానికి విజ్ఞప్తి చేశారు. గురువారం ఉదయం 5 గంటల షిఫ్ట్ లో జిడికె 11వ ఇంక్లైన్, ఉదయం 7 గంటలకు జిడికె వన్ ఇంక్లైన్ లో, ఉదయం 10 గంటలకు ఏరియా వర్క్ షాప్ లో జరిగిన గేట్ మీటింగ్ లలో వారు మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తుందని వారు ఆరోపించారు. 2024-25 సంవత్సరంలో కంపెనీ కి వచ్చిన లాభాలను ప్రకటించకుండా కాలయాపన చేస్తుందని వారు ఆరోపించారు. అదేవిధంగా సింగరేణి లో గుర్తింపు సంఘం తో మూడు సార్లు జరిగిన స్ట్రక్చర్ సమావేశాల్లో అంగీకరించిన డిమాండ్ల పై సర్క్యులర్ లు ఆరు నెలలు గడిచినా ఇంత వరకు జారీ చేయలేదని వారు పేర్కొన్నారు. యాజమాన్యం సెప్టెంబర్ 12 న హైదరాబాద్ లో స్ట్రక్చర్ కమిటీ సమావేశం ఏర్పాటు చేసినప్పటికీ ని కార్మికుల సమస్యలపై చర్చించకుండా కాలయాపన చేయడం వల్లనే స్ట్రక్చర్ సమావేశం బహిష్కరించడం జరిగిందని వారు పేర్కొన్నారు. దీని పై కొన్ని కార్మిక సంఘాలు అవగాహన లేకుండా విరుద్ధ మైన ప్రకటనలు చేస్తూ ఏఐటియుసి ని విమర్శించడమే పనిగా పెట్టుకొని కార్మికుల ను తప్పు దోవ పట్టిస్తున్నారని వారు పేర్కొన్నారు. ఎవరేమనుకున్నా ఏఐటియుసి కార్మికుల పక్షాన నిలబడి పోరాటాలు చేస్తుందని, సంస్థ పరిరక్షణ కోసం కృషి చేస్తుందని వారు అన్నారు. కంపెనీ కి వచ్చిన లాభాలను వెంటనే ప్రకటించి 35 శాతం లాభాల్లో వాటా ఇవ్వాలని, అంగీకరించిన డిమాండ్ల పై సర్క్యులర్ లు జారీ చేయాలని తదితర సమస్యలపై సెప్టెంబర్ 19 న ఆర్జీ వన్ జనరల్ మేనేజర్ కార్యాలయం వద్ద జరిగె ధర్నా లో కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఉపాధ్యక్షులు మాదన మహేష్, సంకె అశోక్, ఎం . చక్రపాణి, ఉప్పులేటి తిరుపతి, సిర్ర మల్లికార్జున్, నాయిని శంకర్, బలుసు రవి,గొడిశల నరేశ్, చెప్యాల భాస్కర్, కలవేణి రాజేష్, నేరెళ్ళ తిరుపతి, కొప్పుల లింగయ్య, పొన్నం రంజిత్, చంద్ర మోహన్, బి శ్రీరాములు, నక్క రాజాలు, ఊరడి అంజయ్య, ఏఐటియుసి ఆర్జీ వన్ సోషల్ మీడియా ఇంచార్జీ చంద తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# పుట్ట మధు అధికారం పోయిన తర్వాత పిచ్చోడయ్యాడు



**మంథని, (జనంసాక్షి) :** పుట్ట మధు అధికారం పోయిన తర్వాత పిచ్చోడయ్యాడు..! అని, మంత్రి శ్రీధర్ బాబు కుటుంబాన్ని అవమానించిన పుట్ట మధు..నీ పుట్ట పగిలిపోతోంది.. ఖబర్దార్..! అని మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ హెచ్చరించారు. గురువారం పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం సెంటేనరి కాలనీ లో శ్రీపాద భవనంలో రామగిరి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రొడ్డ బాపన్న ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ మాట్లాడుతూ%ౌ% పుట్ట మధు నువ్వు మాట్లాడే పదజాలం బాగాలేదు, నాకు కూడా మాట్లాడడం వస్తుంది' అని అనేకసార్లు చెప్పాను. రాజకీయంగా వయసులో ఇద్దరం సమానమైనప్పటికీ, నువ్వు ఎంపీటీసీగా, మున్సిపల్ చైర్మన్‌గా, జెడ్పీటీసీగా, ఎంపీపీగా, శాసనసభ్యుడిగా, జెడ్పీ చైర్మన్‌గా ఎన్ని పదవులు అలంకరించినా, నీకు మాట్లాడే విధానం తెలియకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. హెచ్చరికలు చెయ్యడంలో విసిగిపోతున్నాం. పుట్టలో నుంచి చీమలు ఎలా వస్తాయో, నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆ విధంగానే గుంపులుగా వస్తున్నారు. నీ పుట్ట బద్దలవకముందే నీ మాట తీరు మార్చుకుంటే మంచిదని హెచ్చరించారు. పెద్దలు శ్రీపాదరావు గురించి మాట్లాడే నైతిక హక్కు నీకు లేదు.. ఆయన ఎమ్మెల్యేగా, స్పీకర్‌గా, అభివృద్ధి సాధించిన వ్యక్తి. ఆయన చరిత్ర ప్రజలకు తెలుసు. కానీ నీ కుటుంబం చేసిన దోపిడీలు కూడా ప్రజలకు తెలుసు అని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పౌష్టికాహారం విలువ తెలిసేలా పోషక అభియాన్ కార్యక్రమం నిర్వహించాలి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 18 (జనంసాక్షి)**చిన్నారుల పేరెంట్స్ కు , బాలింతలకు, గర్భిణీలకు, కౌమార బాలికలకు పౌష్టికాహారం విలువ తెలిసేలా పోషక్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ మహిళ మరియు శిశు సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు.గురువారం జిల్లా కలెక్టర్ లింగంపేట మండలం పోతాయిపల్లి గ్రామంలో గల అంగన్వాడి కేంద్రంలో నిర్వహిస్తున్న పోషక్ అబియాన్ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రంలో స్టోర్ రూమ్ ను, వంటగదిని, చిన్నారులు తింటున్న ఆహారాన్ని పరిశీలించి చిన్నారులతో ముచ్చటించారు. ఆహారంలో ఉప్పు, నూనె, చక్కెరలు తగ్గించి పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా శరీరానికి కలిగే లబ్ధిని చిన్నారుల పేరెంట్స్ కు, బాలింతలకు, గర్భిణీలకు, కౌమార బాలికలకు తెలియజేయాలని, ప్రతిరోజు పాలు, గుడ్లు, ఆకుకూరలు తీసుకోవడం వలన కలిగే ఉపయోగాలను వివరించాలని, తల్లిపాలు బిడ్డలకు ఎంత శ్రేష్టమో తెలియజేయాలని సూచించారు. కిచెన్ గార్డెన్ ను పరిశీలించి అంగన్వాడికి అవసరమైన కూరగాయలను, ఆకుకూరలను పండించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి ప్రమీలకు సూచించారు. ఇంకా పెయింటింగ్ వేయని అంగన్వాడి కేంద్రాలలో త్వరగా పెయింటింగ్ వేసేలా పర్యవేక్షించాలని ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డికి సూచించారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ సురేందర్, సిడిపిఓ, అడిషనల్ సిడిపిఓ, ఎంపీడీవో, తాసిల్దార్ వివిధ శాఖల మండల మరియు గ్రామస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిపేట ప్రాథమిక పాఠశాలలో పింక్ డే




**ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 18, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గురువారం పింక్ డే (గులాబీ రంగు దినోత్సవం)ను నిర్వహించారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం అందరూ పింక్ రంగు దుస్తులు ధరించి పాఠశాలకు హాజరయ్యారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి మాట్లాడుతూ మహిళల్లో వచ్చే బ్రెస్ట్ క్యాన్సర్ పట్ల అవగాహన పెంచడం కోసం పింక్ డే ను నిర్వహిస్తారని, క్యాన్సర్‌ను కలుగజేసే ఆహార పదార్థాలు గల జంక్ ఫుడ్‌ను విద్యార్థులు ఎవ్వరు ఈ రోజు నుండి తినకూడదని ప్రమాణం చేయించారు. పింకు రంగు ప్రేమ, దయ, సానుకూల భావనలకు, స్త్రీత్వానికి ప్రతీకగా భావిస్తారన్నారు. ప్రపంచంలోని వివిధ దేశాలు అక్టోబర్ మాసాన్ని పింకు మాసంగా పిలుస్తారని వివిధ ఉత్సవాలు జరుపుకుంటారని విద్యార్థులకు ఉపాధ్యాయులు సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంప్లెక్స్ ప్రధానోపా ధ్యాయులు ఉపాధ్యాయ బృందం మధు, మానస, గౌతమి, అనిల్‌లు పాల్గొన్నారు.

# స్వశక్తి పరివార్ అభియాన్‌లో భాగంగా వైద్య పరీక్షలు




**ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 18, (జనంసాక్షి)** : ఎల్లారెడ్డిపేట, బండలింగంపల్లి, అల్మాస్‌పూర్ గ్రామాల్లో శుక్రవారం డాక్టర్ సౌమ్య ఆధ్వర్యంలో స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా వైద్య శిభిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ సౌమ్య అల్మాస్‌పూర్ గ్రామంలో 98 మంది మహిళలకు పరీక్షలు నిర్వహించారు. బండలింగంపల్లి గ్రామంలో డాక్టర్ రఘు 89 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. ఎల్లారెడ్డిపేట గ్రామంలో డాక్టర్ శేష్‌విత చర్మవ్యాధి గ్రస్తులు 76 మందికి పరీక్షలు నిర్వహించారు. మొత్తం 263 మందికి చికిత్సలు నిర్వహించగా చర్మవ్యాధులు ఉన్న ఇద్దరికి, కండ్ల సమస్యలు ఉన్న 15 మందికి వివిధ ఆసుపత్రులకు మేరుగైన చికిత్స కోసం రేఫర్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్జీ-2 ఏరియా పర్సనల్ అధికారులతో సమావేశం



**యైటింక్లయిన్ కాలనీ సెప్టెంబర్ 18 (జనంసాక్షి)** : సింగరేణి ఆర్జీ-2 ఏరియా పర్సనల్ అధికారులతో డీజీఎం (పర్సనల్) పీ. అరవింద్‌రావు సమావేశం నిర్వహించారు. గురువారం ఆయన చాంబర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఉద్యోగుల టర్మినల్ బెనిఫిట్స్, డిపెండెంట్ ఉద్యోగాలు,, గైర్హాజరు ఉద్యోగులపై తీసుకోవలసిన క్రమశిక్షణా చర్యలు, ప్రమోషన్స్, బదిలీలు ఈపీఆర్ నమోదు ప్రక్రియ, కాంట్రాక్టు ఉద్యోగుల బ్యాంక్ అకౌంట్స్ తదితర అంశాలపై సమీక్షించారు. పర్సనల్ విభాగం అధికారులు, క్లర్స్‌లు అందరు చిత్తశుద్ధితో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీవైపీఎంలు నలివెల్లి వేణుగోపాల్, నందికొండ వంశీధర్, సీనియర్ పీఓ ఎస్. సంక్షేమాధికారులు అజీజ్, నరేష్ అన్ని విభాగాలు పర్సనల్ క్లర్క్‌లు పాల్గొన్నారు.

# భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలు



**మేడిపల్లి,సెప్టెంబర్18(జనంసాక్షి):** మేడిపల్లి మండల కేంద్రంలో ప్రధాని జన్మదిన కార్యక్రమంలో భాగంగా రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది . ఈ రక్తదాన శిబిరంలో భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు వివిధ గ్రామాల నుంచి శ్రీ నరేంద్ర మోడీ అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి రక్తదానం చేసారు. భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు చిట్యాల సురేష్ మాట్లాడుతూ అన్ని దానాల కన్నా రక్తదానం మిన్న అని అత్యవసర సమయంలో అనారోగ్యంతో ఉన్నవారు రక్తం దొరకక చాలా అవస్థలు పడుతున్నారని,అలాంటి వారికి అనారోగ్యం స్థితిలో ఈ రక్తం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపి ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసిన యువకుల అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ పార్లమెంటుకు కో- కన్వీనర్ క్యాతం దశరథ్ రెడ్డి, భీమరం మండల అధ్యక్షులు నాగం శివకుమార్,ప్రధాన కార్యదర్శి గోస్కి మధు, సీనియర్ నాయకులు ఎస్ ఎన్ రెడ్డి,తాజా మాజీ సర్పంచ్ లు తౌటి తిరుపతిరెడ్డి, మామిడి సత్తమ్మ ధర్మ రెడ్డి, కొప్పెరలింగారెడ్డి, బత్తుల రమేష్, కొండాపూర్ మాజీ ఎంపీటీసీ మేకల రాజు, మేడిపల్లి భీమరం మండల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మేదరి సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ వెదురు దినోత్సవ కార్యక్రమం



**అమారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 18 (జనం సాక్షి)**కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మేదరి సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ వెదురు దినోత్సవం కామారెడ్డి పట్టణంలో నిర్వహించడం జరిగింది. కులవృత్తులు చేతివృత్తులు కరువై రోడ్డున పడుతున్న కులవృత్తులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకునే దాఖలు లేవు గత కొన్ని సంవత్సరాల క్రితం చిలుకల పంచాంగం చెప్పేవారు పాముల ఆటలు ఆడించేవారు మాలసింది వారు ఆటలాడేవారు పద్మశాలి సాధనాసోలు ఆట ఆడేవారు అనేకమైన కుల కురువృత్తులలో అడుగంటిపోయాయి కావున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచించి కుల వృత్తులను ఆదరించవలసిందిగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సాప శివరాములు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు డాక్టర్ పుట్ట మల్లికార్జున్,,కామారెడ్డి జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులుసాప శివరాంలు. కామారెడ్డి జిల్లా అధ్యక్షులు ఆర్నె కిషన్,గుడుమల బాల్ రాజ్,జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి గంగాధర్,జిల్లా కోశాధికారి ఇందూరి సంజీవులు, ప్రచార కార్యదర్శి ఉరె లక్ష్మి,జిల్లా మహిళా అధ్యక్షురాలుమరియు జిల్లా కార్యవర్గ సభ్యులు రాజేందర్ బలరాం నారాయణ,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన పొలాలను పరిశీలించి న్యాయం చేయాలి



**నాగిరెడ్డిపేట్,సెప్టెంబర్ 18 జనం సాక్షి**...అకాల వర్షాల వల్ల మంజీర వాగు ముంపుకు గురైన పంట పొలాలను తమ సిబ్బందితో స్వయంగా నష్టపోయిన రైతులను పొలాలను పరిశీలించి సర్వే చేసి రైతులకు న్యాయం చేసి ఎకరానికి 30 వేల రూపాయలను అందించాలని కోరుతూ భారత కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో స్థానిక డిప్యూటీ ఎమ్మార్వో రాజేశ్వర్కు వినతి పత్రాన్ని అందజేశారు. అలాగే రబీలో సన్న వడ్లకు 500 బోనస్ ఇవ్వాలని కూడా కోరారు. మొత్తం మండలంలోనిమాల్తుమ్మెద,గోలిలింగాల,బంజారా,తాండూర్,ఆత్మకూర్,చీనురు,వాడి,నాగిరెడ్డిపేట, లింగంపల్లి,వెంకంపల్లి, మాటూరు,మాసంపల్లి జలాల్పూర్ గ్రామాలలో రైతులు పూర్తిగా మంజీరా వాగు ముంపుకు నష్టపోయారని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘ్ నాయకులుకాంత లెక్ష్మీకాంతం,సుభాన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు

**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 17 (జనం సాక్షి) :**భూమి కోసం భుక్తి కోసం బానిస సంకెళ్ల విముక్తి కోసం జరిగిన చారిత్రాత్మక పోరాటం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటమని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఏ. రమేష్ బాబు అన్నారు. ఈ పోరాటం వల్లనే పేద ప్రజలకు 10 లక్షల ఎకరాల భూమి పంచబడిందని అన్నారు. ప్రజలకు తల ఎత్తుకొని జీవించే ఆత్మగౌరవం లభించిందని అన్నారు. ఈ పోరాటం వల్ల పెట్టి చాకిరి నుండి విముక్తి లభించిందన్నారు. ఆనాటి నైజాం రాజ్యంలోని ప్రజలు బాంచన్ దొర అనేబతుకుల నుండి తమ వెట్టి చాకిరి విముక్తి కోసం తుపాకులు చేత పట్టి పోరాడినారని అన్నారు. ఈ పోరాటాల ఫలితంగా దొరలు, భూస్వాములు, పటేల్, పట్వారిల దురాగతాలు అంతమయ్యాయి అని అన్నారు. నేటి అధికారంలో ఉన్న బిజెపి సర్కార్ ఈ ప్రజా పోరాటాన్ని వక్రీకరిస్తుందని విమర్శించారు. నైజాం రాజుకు వ్యతిరేకంగా అన్ని మతాలవారు ఐక్యంగా పోరాడి గద్దె దించారని అన్నారు. కానీ బిజెపి మాత్రం ఈ పోరాటాన్ని హిందూ ముస్లింల మధ్య జరిగిన పోరాటంగా అభివర్ణించడం సిగ్గుచేటుని అన్నారు. కనీసం ఈ పోరాటంలో ఇసుక రేవు అంత భాగస్వామ్యం లేని ఆర్ఎస్ఎస్ గొప్పలు చెప్పుకోవడం సరికాదని విమర్శించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారసులు కమ్యూనిస్టులు తప్ప మరెవ్వరికీ భాగస్వామ్యం లేదని అన్నారు. 4500 మంది తెలంగాణ రైతులు అమరులయ్యారని అన్నారు. వారి స్ఫూర్తితో భవిష్యత్తు కాలంలో తెలంగాణ రైతాంగం, కార్మికులు, ప్రజలు ఐక్యతతో ఈ దోపిడీ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీబోధన్ ఏరియా కార్యదర్శి జంబిశెట్టి శంకర్ గౌడ్, కమిటీ సభ్యులు ఎస్ కుమారస్వామి, జంగం గంగాధర్, గోవింద్ సాగర్, దాసి గోపి, పత్రి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.




# ఇసుక మేటల తొలగింపు త్వరగా పూర్తి చేయాలి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 18 జనం సాక్షివరద బాధిత రైతులకు లబ్ది కలిగేలా పొలాలలో వేసిన ఇసుక మేటల తొలగింపు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు గురువారం జిల్లా కలెక్టర్ లింగంపేట మండలం బురిగిద్ద గ్రామంలో ఇటీవల సంభవించిన అధిక వర్షాల సమయంలో వచ్చిన వరదలతో ఇసుక మేట వేసిన రైతు సభావత్ లక్ష్మి వారి పొలంలో ఈజీఎస్ ద్వారా చేపట్టిన ఇసుకమేటల తొలగింపు కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి బాధిత రైతుతో మాట్లాడి అధైర్య పడవద్దని మీ పొలంలో ఇసుక మేటల తొలగింపునకు ఈజీఎస్ ద్వారా ఉపాధి హామీ కూలీలకు 1 లక్ష 21 వేల రూపాయల కూలీ డబ్బులను చెల్లించి ఈ పొలంలో ఉన్న 1200 క్యూబిక్ మీటర్ల ఇసుకను పూర్తిస్థాయిలో తొలగిస్తామని తెలిపారు. అధిక వర్షాలతో సంభవించిన వరదల వలన పంట పొలాల్లో వేసిన ఇసుక మేటల వలన నష్టపోయిన బాధిత రైతులకు అత్యధికంగా లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా లింగంపేట మండలంలోని 41 గ్రామాలలో సుమారు 287 ఎకరాలలో ఇసుక మేట వేయడం జరిగిందని వెంటనే ఎంత ఇసుక మేట వేసిందో కొలిచి పూర్తిస్థాయిలో ఇసుకను తొలగించి మళ్లీ పంటలు వేసుకునేలా పొలాలను సిద్ధం చేయాలని, తొలగించిన ఇసుకను ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మరియు ఇతర ప్రభుత్వ నిర్మాణాలకు ఉపయోగించాలని ఎంపీడీవో నరేష్ ను ఆదేశించారు. ఇసుక మేటల తలగింపు కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా పర్యవేక్షించాలని డిఆర్డిఓ సురేందర్ కు సూచించారు. మళ్లీ ఇలాంటి భారీ వర్షాలు కురిస్తే పొలాలలో ఇసుక మేటలు వేయకుండా చేపట్టవలసిన పనులను పరిశీలించవలసిందిగా అధికారులకు సూచించారు. పంట నష్టం వివరాలను పూర్తిస్థాయిలో సేకరించాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ సిఇ శ్రీనివాస్ తో ఫోన్లో మాట్లాడి అధిక వర్షాలతో తెగిపోయిన ఊర కుంట చెరువు, సోమ్లా నాయక్ చెరువు, కొండెంగల చెరువు, మల్లారం పెద్ద చెరువులతో పాటు జిల్లా వ్యాప్తంగా దెబ్బ తిన్న అన్ని చెరువుల మరమత్తు పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయాలని, ప్రతిరోజు ఇరిగేషన్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట ఆర్డీవో పార్థసింహారెడ్డి, వ్యవసాయ, గ్రామీణ అభివృద్ధి, రెవెన్యూ శాఖల మండల మరియు గ్రామస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ఛలో ఎస్పిడి ఆఫీస్ పిలుపును జయప్రదం చేయండి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 18 (జనం సాక్షి)**కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్లకు వేతనాల పెంపు, ఖాళీ పోస్టుల భర్తీ, పని భారం తగ్గింపుకై ఈనెల 22న ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్స్ యూనియన్ టియుసిఐ ఆధ్వర్యంలో జరిగే ఛలో ఎస్పీడీ ఆఫీస్ కార్యక్రమం పోస్టర్లను కామారెడ్డి జిల్లా రాజంపేట, జంగంపల్లి, మాచారెడ్డి, టేక్రియాల్ కేజీబీవీ ల వద్ద ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్లకు కనీస వేతనాలు కూడా అమలు కావడం లేదన్నారు. పని భారం విపరీతంగా పెరిగిందన్నారు. రిటైర్ అయిన కార్మికులకు గ్రాట్యూటీ చెల్లింపులు లేవన్నారు. విద్యార్థుల సంఖ్య పెరుగుతుంటే, సిబ్బంది సంఖ్య తగ్గుతుంధని ఆవేదన వ్యక్తం చేశారు. కాలేజీలుగా అప్ గ్రేడ్ ఐన, కొత్తగా మంజూరైన కేజీబీవీలకు తగిన సిబ్బందిని నియమించలేదన్నారు. డ్యూటీ చార్ట్, వీక్లీ ఆఫ్ సక్రమంగా అమలు కావడం లేదన్నారు. ఒకవైపు ధరలు పెరుగుతుంటే, వేతనాలు పెరగక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. పని భారం విపరీతంగా పెరిగి కేజీబీవీ వర్కర్లు అనారోగ్యాలకు గురవుతున్నారన్నారు. ఇప్పటికైనా నాన్ టీచింగ్ వర్కర్లకు వేతనాలు 26 వేలకు పెంచాలని, పని భారం తగ్గించాలని ఖాళీ పోస్టులను, భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. నాన్ టీచింగ్, వర్కర్లకు నైట్ డ్యూటీ లను రద్దు చేయాలని, హెల్త్ ఇన్సూరెన్స్ ని అమలు చేయాలని,రిటైర్ అయిన ఉద్యోగులకు గ్రాడ్యుటీని చెల్లించాలన్నారు. అధికారంలోకి రాగానే పర్మినెంట్ చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని ఇప్పటికీని లబెట్టుకోలేదన్నారు. వీరి న్యాయమైన డిమాండ్లను పరిష్కరం కోసం ఈనెల 22న హైదరాబాదులోని స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ ఎస్పీడీ ఆఫీస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలోని అన్ని కేజీబీవీల నాన్ టీచింగ్ వర్కర్లు ఈ కార్యక్రమంలో పాల్గొని, జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ పోస్టర్ల ఆవిష్కరణలో పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షుడు సురేష్, కేజీబీవీ సిబ్బంది శశికళ, మమత, స్వరూప,సబిత, విజయలత, శిరీష, మాధవి, గంగామణి,గంగాలక్ష్మి, లలిత, యాదమ్మ, వాణి, లక్ష్మి, యమున తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ వెదురు దినోత్సవ వేడుకలు



**రాయికల్ సెప్టెంబర్ 18(జనం సాక్షి):**రాయికల్ పట్టణ కేంద్రంలో ప్రపంచ వెదురు దినోత్సవాన్ని మండల అధ్యక్షులు సిలివేరి సురేష్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని భరతమాత విగ్రహం నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు డీజే చప్పులతో ర్యాలీగా బయలుదేరి తహసీల్దార్ నాగార్జున కు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు సిలివేరి సురేష్ మాట్లాడుతూ..... ప్రకృతిలో లభించే వెదురుతో చాటలు, గంపలు,విసనకర్రలు, బిబ్బులు గృహోపకరమైన వస్తువులను అందంగా తయారు చేసి ఊరూరా తిరుగుతూ అమ్ముకొని జీవనం సాగిస్తున్నామని అన్నారు. ఇతర రాష్ట్రాలలో మేదరుల ు(మహేంద్రులు) ఎస్సీ,ఎస్టీ జాబితాలో కొనసాగితే తెలంగాణ రాష్ట్రంలో బీసీ-ఏ జాబితాలో కొనసాగుతున్నామని దీనివల్ల ఉద్యోగ,ఉపాధి అవకాశాల్లో చాలా నష్టపోతున్నామని, ఎస్టీ జాబితాలో చేర్చి మహేంద్రుల అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మండల పరిధిలో ప్రభుత్వ అసైన్డ్ భూములలో వెదురు మొక్కలను పెంచి దాని ఫలాలను మహేంద్ర కులస్తులకు అందించాలని కోరారు. మండల కేంద్రంలో మహేంద్ర కమ్యూనిటీ భవనం నిర్మాణానికి 20 గుంటల ప్రభుత్వ భూమి మంజూరు చేయాలని, మేదర ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా మహేంద్ర కులస్తులకు శిక్షణ ఇప్పించి ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని అన్నారు. వ్యాపార విస్తరణ కోసం ప్రభుత్వం సబ్సిడీపై ద్విచక్ర వాహనాలు అందజేయాలన్నారు. 50 సంవత్సరాలు నిండిన మహేంద్ర కులస్తులకు మేదర పింఛన్ మంజూరు చేయాలన్నారు. గడ్డి జాతికి చెందిన వెదురును ప్రతి కుటుంబానికి ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మహేంద్ర మేదర సంఘం జిల్లా అధ్యక్షులు ఇందూరి గంగాధర్,రాయికల్ మండల అధ్యక్షులు సిలివేరి సురేష్,పట్టణ సంఘం అధ్యక్షులు ఊరేడి కనికరం , శేగంటి శేఖర్,గోపి,రాజు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# త్యాగాలను స్మరించుకుంటూ, వారు చూపిన బాటలో సాగుదాం



**నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ**

**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 18 (జనం సాక్షి) :**నిజాం నిరంకుశ పాలనలో తమ మాన, ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన వారి త్యాగాలను స్మరించుకుంటూ, వారు చూపిన బాటలో సాగుదామని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ తెలిపారు. కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్, ఫీల్డ్ ఆఫీస్ నిజామాబాద్ ఆధ్వర్యంలో గురువారం గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలలో ఏర్పాటు చేసిన హైదరాబాద్ విమోచన దినోత్సవం మూడవరోజు (చివరి రోజు) ఛాయాచిత్ర ప్రదర్శనకు నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ విమోచన దినోత్సవం ఛాయాచిత్ర ప్రదర్శన ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. హైదరాబాద్ లిబరేషన్ లో పోరాడిన నాయకులు ఎవరు, తదితర అంశాలను ఫోటో ఎగ్జిబిషన్‌లో కలవన్నారు. అప్పట్లో జరిగిన వివిధ సంఘటనలు ఫోటో ఎగ్జిబిషన్ లో తెలియజేయడం అభినందనీయమని అన్నారు. నిజాం నిరంకుశ పాలన నుంచి హైదరాబాద్ సంస్థానాన్ని విముక్తి చేసేందుకు పోరాడిన రామ్ జి గోండు, కుమురం భీమ్, చాకలి ఐలమ్మ, బండి యాదగిరి, భాగ్యరెడ్డి వర్మ, కోదాటి నారాయణరావు, వందేమాతరం రామచంద్రరావు, తదితరుల ప్రముఖుల ఫోటోలను ఏర్పాటు చేశారన్నారు. అదేవిధంగా స్వచ్ఛభారత్ భాగంగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ బి.ధర్మ నాయక్, గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి రామ్ మోహన్ రెడ్డి, కళాశాల పిఆర్ ఓ డాక్టర్ దండు స్వామి, లెఫ్టినెంట్ ఎన్ సిసి ఆఫీసర్ ఎం రామస్వామి, సీబీసీ ఏపీఏ రషీద్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీపాద రావు ప్రతిష్టను ఎవరూ దెబ్బతీయలేరు



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా సెంటినరీ కాలనీ లోని ఐఎన్టీయూసీ ఆఫీస్ లో నిర్వహించిన ప్రెస్ మీట్ లో ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. రాజకీయాల్లో నిజాయితీ, క్రమశిక్షణ, కష్టపడి సాధించిన నాయకుడిగా ప్రజల మనస్సుల్లో చెరగని ముద్ర వేసుకున్న దుద్దిళ్ల శ్రీపాద రావు మీద మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు చేసిన అనుచిత వాక్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. సీబీఐ రాకతో భయపడి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ ప్రజలలో అశాంతిని నెలకొల్పేల చేయడం మానుకోవాలని హితవు పలికారు. మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు చేసిన వ్యాఖ్యలు ఆయన అవకాశ, రాజకీయ దివాళా తీరుకు నిదర్శనం అన్నారు. మంత్రి శ్రీధర్ బాబు చేస్తున్న అభివృద్ధిని, కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ శ్రీను బాబు ప్రజలకు అండగా ఉండే విషయాన్ని , అలాగే దుద్దిళ్ల శ్రీపాద రావు ప్రతిష్టను ఎవరూ దెబ్బతీయలేరు అని అన్నారు. ఈ తరహా వ్యాఖ్యలకు వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. పీవీ గౌడ్ మాట్లాడుతూ.. ఒకసారి గెలిపించిన తర్వాత హత్య రాజకీయాలు ,కులాల మధ్య చించుపెట్టే రాజకీయాలు చేసే మీ బుద్ధి తెలిసాక ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పిన విషయం మరచిపోకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కార్యదర్శులు ఎల్లంకి రామారావు, ఉయ్యాల కుమారస్వామి, మద్దిరాజకుమార్, బిక్షనాయక్, బ్రాంచ్ కార్యదర్శులు నరెడ్ల శ్రీనివాస్ రావు, సత్రం సమ్మయ్య, సాయికృష్ణ,అడ్వైసర్ జక్కుల దామోదర్ రావు, పిట్ సెక్రటరీలు రామిండ్ల మనోహర్, కె న్ చారి మరియు నాయకులు గిరవేన కొమురయ్య, బుద్దే సదానందం, సుమన్ ,రమేష్ బాబు,లింగ రెడ్డి , ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వాటర్ ప్లాంట్ వద్ద పారిశుద్ధ పనులను చేపట్టిన

## బోధన్ మండల బిజెపి నాయకులు



**బోధన్, సెప్టెంబర్ 18 ( జనంసాక్షి ) :** భారత దేశ ప్రధాని నరేంద్ర మోది జన్మదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ బిజెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవ పక్వాడ్ కార్యక్రమాల్లో భాగంగా గురువారం భారతీయ జనతా పార్టీ బోధన్ రూరల్ మండల అధ్యక్షులు సిర్ప సుదర్శన్ ఆధ్వర్యంలో ఏరాజ్ పల్లి లోని వాటర్ ప్లాంట్ దగ్గర స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బోధన్ రూరల్ మండల అధ్యక్షులు సిర్ప సుదర్శన్ మాట్లాడుతూ, భారత దేశాన్ని ప్రపంచానికి విశ్వ గురుగా చేసిన భారత ప్రధాని నరేంద్ర మోది జన్మదినం సందర్భంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకూ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మోది భారత దేశాన్ని ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అత్యున్నత స్థానానికి తీసుకెళ్లారని, సర్జికల్ స్ట్రైక్స్, పహాల్గం వంటి ఘటనలకు ప్రతీకారం, 370 ఆర్టికల్ త్రిపుల్ తలాక్ జీఎస్టి రేట్లు తగ్గించడం వంటి ఎన్నో సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకొని భారతదేశంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా ఆర్థిక అభివృద్ధి చేస్తున్నారన్నారు. శత్రు దేశాలు, మన మీద కన్నెత్తి చూడాలంటే వెన్నులో వణుకు పుట్టి భయపడేలా చర్యలు తీసుకుంటున్నారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో సేవ పక్వాడ మండల కన్వీనర్ జిలకర ప్రవీణ్, మండల ఉపాధ్యక్షులు సంజీవ్ రెడ్డి, శక్తి కేంద్రం ఇంచార్జి నర్సారెడ్డి,బూత్ అధ్యక్షులు సతీష్ రెడ్డి, ఆచుత్ రెడ్డి, బంతి లాల్, సీనియర్ నాయకులు సాయిరెడ్డి, సోషల్ మీడియా పవన్, బీజేపీ నాయకులు విష్ణు, నవీన్, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కుర్నాపల్లిలో దొంగతనం: రంగంలోకి దిగిన క్లూస్ టీం



**ఎడపల్లి, సెప్టెంబర్ 18 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండలం కుర్నాపల్లి గ్రామంలో గ్రామానికి చెందిన తులసి నరేందర్ రెడ్డి ఇంట్లో దొంగతనం జరిగింది. ఈ మేరకు శుభకార్యానికి వెళ్లిన తులసి నరేందర్ విజయ దంపతులు గ్రామస్తులు ఇచ్చిన సమాచారంతో ఇంట్లో దొంగతనం జరిగినట్లు తెలుసుకొని వచ్చారు. కాగా దొంగలు మూడున్నర తులాల బంగారం 10 తులాల వెండితో పాటు 30 వేల నగదును దొంగిలించినట్లు బాధితులు తెలిపారు. సంఘటన స్థలాన్ని బోధన్ ఏసీపీ శ్రీనివాస్ రూరల్ సిఐ విజయ్ బాబు ఎడపల్లి ఎస్సై ముత్యాల రమలు పరిశీలించి క్లూస్ టీంతో వివరాలు సేకరించారు. ఈ మేరకు గ్రామస్తులు ఎలాంటి భయాందోళనకు గురి కావద్దని, వేరే ఊరికి వెళ్తే పోలీసులకు సమాచారం అందించాలని బోధన్ ఏసిపి శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఏ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుగుతున్నట్లు ఎస్సై ముత్యాల రమా తెలిపారు

# తన తండ్రి తోట లింగం జ్ఞాపకార్థం

## విద్యార్థులకు ఐడి కార్డ్స్ అందించిన ట్రాన్స్ కో ఏడీఈ



**ఎడపల్లి, సెప్టెంబర్ 18 ( జనంసాక్షి ) :** తన తండ్రి తోట లింగం జ్ఞాపకార్థం ఎడపల్లి మండలం ఏఆర్పీ క్యాంపు గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి ప్రస్తుత ట్రాన్స్ కో నిజామాబాద్ ఎడీఈ తోట రాజశేఖర్ స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం 6వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులందరికీ ఐడీ కార్డ్స్ ను ముఖ గుర్తింపు కార్డులను అందించారు. సుమారు పదివేల రూపాయలు విలువగల ఐడి కార్డ్స్ ను అందించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రజిని కుమారి మాట్లాడుతూ, పాఠశాల అభివృద్ధికి అన్ని విధాలుగా సహాయ సహకారమందిస్తున్న తోట రాజశేఖర్ ను అభినందిస్తూ మా పాఠశాల విద్యార్థులు ప్రైవేటు పాఠశాలకు దీటుగా చదివి పాఠశాల పేరును గ్రామము యొక్క పేరును నిలబెడతారని పేర్కొన్నారు. తోట రాజశేఖర్ మాట్లాడుతూ, మేము ఏ పదవిలో ఉన్న ఈ ఉన్నత స్థానంలో ఉన్న చదివిన పాఠశాలను మరియు గ్రామమును ఎప్పటికీ మర్చిపోమన్నారు. పాఠశాల అభివృద్ధికి అన్ని విధములుగా తోడ్పాటు అందిస్తామని విద్యార్థు లందరూ మంచిగా చదివి గొప్ప విజయాలను సాధించి మన పాఠశాలకు గ్రామమునకు మంచి పేరు తేవాలని పేర్కొన్నారు. అలాగే విద్యుత్ యొక్క వినియోగము జాగ్రత్తల గురించి విద్యార్థులందరికీ అవగాహన కల్పించారు. రెడ్ క్రాస్ సొసైటీ గురించి రక్తదానం యొక్క ఉపయోగం దాని విలువ గురించి విద్యార్థులందరికీ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రజనీ కుమారి, సురేందర్ గౌడ్, ఉపాధ్యాయ బృందం, పూర్వ విద్యార్థులు నాయిని బలరాం, శ్రీనివాస్ గౌడ్, రాజు పాల్గొన్నారు.

# అంగన్ వాడి టీచర్ల శిక్షణ ముగింపు

**కమ్మర్పల్లి18సెప్టెంబర్(జనంసాక్షి)**మండల కేంద్రంలోని రైతు వేదికలో మూడు రోజులుగా కొనసాగుతున్న అంగన్వాడి టీచర్ల శిక్షణ కార్యక్రమం గురువారంతో ముగిసింది. పోషణ భి పడాయి భి ట్రైనింగ్ వల్ల అంగన్వాడి టీచర్లకు పలు రకాలైన మెళుకువలు పలు సూచనలు చేశారు.ఈ శిక్షణ వల్ల అంగన్వాడి సెంటర్లకు వచ్చే 0 నుండి 6 సంవత్సరాల పిల్లల మేదోశక్తి,శారీరకశక్తి, మానసికశక్తి,పిల్లల యొక్క సరాసరి బరువు పిల్లలకు సంబంధించిన పలు అంశాల పైన అవగాహన పెంచుకొని పిల్లలకు బోధించాలని ఈ శిక్షణ యొక్క ముఖ్య ఉద్దేశమని ఏసిడిపివో జ్ఞానేశ్వరి అన్నారు.ఈ కార్యక్రమంలో కమ్మర్పల్లి మండల అంగన్వాడి సూపర్వైజర్ గంగ హంస, అంగన్వాడి టీచర్స్ మంజుల, యమున,లక్ష్మి,పద్మ,శోభ, జ్యోతి అన్ని గ్రామాల అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.



# ఘనంగా ప్రభుత్వ విప్ జన్మదిన వేడుకలు



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 18 (జనంసాక్షి)**రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలు గురువారము నియోజకవర్గ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలో తెలంగాణ చౌక్ వద్ద పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని కేక్ కట్ చేసి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో ప్రభుత్వ విప్ పాల్గొని 58 వ జన్మదినం సందర్భంగా 58 కిలోల కేక్ ను ఆయన కట్ చేశారు. అనంతరం గజమాలతో ఘనంగా సన్మానించారు.వేములవాడలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,సాగరం మాజీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పంటలను పరిశీలించిన అధికారులు




**ముత్తారం సెప్టెంబర్ 18(జనం సాక్షి)** ముత్తారం మండలంలోని వివిధ గ్రామాలలోని రైతులకు విత్తనోత్పత్తి ద్వారా వానకాలం పంట సాగు చేయటం కోసం ప్రతి గ్రామానికి ముగ్గురు రైతులకు వరి,పెసర విత్తనాలను ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవ సాయ విశ్వవిద్యా లయం వారు వ్యవసాయ శాఖ ద్వారా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వివిధ గ్రామాల్లో రైతులు సాగు చేస్తున్న వరి,పెసర విత్తనోత్పత్తి క్షేత్రాలను తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం,కరీంనగర్ శాస్త్రవేత్త డా.ఎ.యం.రాజేందర్ ప్రసాద్,మండల వ్యవసాయ అధికారి అనూష కలసి సందర్శించారు.క్షేత్ర పరిశీలన కార్యక్రమంలో భాగంగ శాస్త్రవేత్త డాక్టర్ యం.రాజేంద్రప్రసాద్ రైతులకు విత్తనోత్పత్తిలో మెలకువల తోపాటు పలు సూచనలను చెశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులుమనీషా తోపాటు వివిధ గ్రామాలలో రైతులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మధు



ముత్తారం సెప్టెంబర్ 18(జనంసాక్షి)ముత్తారం మండలం లక్కారం గ్రామానికి చెందిన నాయిని పద్మజ దేవి ఇటీవల మరణించగా వారి దశదిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పాల్గొని మృతురాలి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఇదే గ్రామానికి చెందిన దండవేన వెంకటి అనారోగ్యం తో మరణించగా వారి చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.అయన వెంట బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి,మాజీ ఎంపీపీలు అత్తే చంద్రమౌళి,జక్కుల ముత్తయ్య,మాజీ పిఏసిఎస్ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి,గ్రామశాఖ అధ్యక్షుడు మాదసి రమేష్,బిఆర్ఎస్ నాయకులు బర్ల కుమార్,బచ్చయ్య,రాజిరెడ్డి, సంపత్,ఉపేందర్, శంకర్, ప్రసాద్, సదానందం,రాజగట్టు,ఓదెలు,రవి,దామోదర్ తోపాటు తదితరులు ఉన్నారు

# కార్పొరేషన్‌లో స్వచ్ఛత హి సేవా కార్యక్రమం

**గోదావరిఖని, జనంసాక్షి** :స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో క్లీన్ లీ నెస్ టార్గెట్ యూనిట్ గా గుర్తించిన విట్టల్ నగర్ రైల్వే ట్రాక్ ప్రక్కన గార్బేజ్ వల్నరబుల్ పాయింట్ ను గురువారం శుభ్రం చేశారు. నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి పర్యవేక్షణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా వార్డు అధికారి బుద్దార్తి శైలజ , ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్ , మెప్మా సి ఓ ఊర్మిళ , వార్డు అసిస్టెంట్ లు మురళి , రమేష్ , సానిటరీ జవాన్ సుగుణాకర్ , ఆర్ పి లు, స్వశక్తి మహిళలు , స్థానికులు పాల్గొన్నారు.

# ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ఏకాగ్రతతో ముందుకు సాగాలి

## జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి



బోధన్, సెప్టెంబర్ 18 ( జనంసాక్షి ) : విద్యార్థి దశ ఎంతో కీలకమైనదని, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ఏకాగ్రతతో ముందుకు సాగితే ఉజ్వల భవిష్యత్తు సొంతమవుతుందని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఉద్బోధించారు. గురువారం ఆయన మోస్రా మండలం చింతకుంట గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రైమరీ స్కూల్, అంగన్వాడి సెంటర్ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పదవ తరగతి క్లాస్ రూమ్ ను సందర్శించి విద్యార్థిని, విద్యార్థులతో భేటీ అయ్యారు. వారిని పలు ప్రశ్నలు వేసి, బోధనా సామర్థ్యాన్ని అంచనా వేశారు. విద్యార్థుల సందేహాలను కలెక్టర్ ఎంతో ఓపికగా నివృత్తి చేస్తూ, అంకిత భావం, పట్టుదల, క్రమశిక్షణతో కృషి చేస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మార్గనిర్దేశం చేశారు. జిల్లా పాలనాధికారిగా తన ప్రస్థానం గురించి తెలియజేస్తూ, విద్యార్థుల్లో స్ఫూర్తిని పెంపొందించారు. ఉన్నత స్థానాలకు చేరితే విస్తృత స్థాయిలో ప్రజలకు, సమాజానికి సేవ చేసే అవకాశం, అదృష్టం లభిస్తుందని, తద్వారా వ్యక్తిగతంగా మంచి భవిష్యత్తు, గౌరవం దక్కడంతో పాటు ఎంతగానో సంతృప్తి దక్కుతుందని సూచించారు. చదువులో ఎలా రాణించాలి, పరీక్షల్లో విజయం ఎలా సాధించాలి, లక్ష్యానికి అనుగుణంగా సిలబస్ ను ఏవిధంగా సకాలంలో పూర్తి చేసుకోవాలి, జీవితంలో ఉన్నతంగా స్థిరపడేందుకు, తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చేందుకు కార్యాచరణ ప్రణాళికను ఎలా సిద్ధం చేసుకోవాలి తదితర అంశాలను విద్యార్థులకు కలెక్టర్ సవివరంగా వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపర్చడంతో పాటు, నిష్ణాతులైన ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్నారని, ఎలాంటి సందేహాలు ఉన్నా నిస్సంకోచంగా ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని హితవు పలికారు. విద్యార్థి దశలో కష్టపడితే, మిగితా జీవితమంతా తమ కుటుంబంతో కలిసి హాయిగా గడపవచ్చని విద్యార్థులకు ప్రేరణ కల్పించారు. ప్రభుత్వం కేటాయించిన ఉచిత పాఠ్య పుస్తకాలు పంపిణీ అయ్యాయా, ఏకరూప దుస్తులను అందించారా అని ఆరా తీశారు. అంతకుముందు కలెక్టర్ పాఠశాలలు, అంగన్వాడి కేంద్రంలో మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అన్నది గమనించి, విద్యార్థుల కోసం వండిన ఆహార పదార్థాల నాణ్యతను స్వయంగా పరిశీలించారు. డైట్ ప్లాన్ ను తూచ తప్పకుండా పాటించాలని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మధుసూదన్ ను ఆదేశించారు. పాఠశాల నిర్వహణను చక్కదిద్దాలని, ఉత్తమ ఫలితాలు సాధించేలా నాణ్యతతో కూడిన విద్యను బోధించాలని, విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. కాగా, ప్రైమరీ పాఠశాలలో బాలుర కోసం వెంటనే టాయిలెట్ నిర్మాణం చేపట్టేందుకు ప్రతిపాదనలు పంపాలని ఎంపీడీఓ శ్రీనివాస్ ను ఆదేశించారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

# ఎడపల్లి మండల తహశీల్దార్

## కార్యాలయం ఎదుట ధర్నా



**బోధన్, సెప్టెంబర్ 17 ( జనంసాక్షి )** : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేర కు సోమవారం పింఛన్ల పెంపు డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ విహెచ్ పీఎస్, సిపిహెచ్ పీఎస్ ఆధ్వర్యంలో ఎడపల్లి మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్యవంశీ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేయూత పింఛన్లు పెంచుతామని చెప్పి మోసం చేస్తున్నారన్నారు. ఫించన్ పెంపు సాధన కొరకై మందకృష్ణ మాదిగ నాయకత్వంలోనే పోరాటాల ద్వారా పింఛన్ల పెంపు సాధించుకుం టామన్నారు. చేయూత పింఛన్లను పెంచని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కొత్త పింఛన్లను వెంటనే మంజూరు చేయాలని, లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీనీ రాజకీయంగా భూస్థాపితం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లసింగారి భూమయ్య మాదిగ, పిల్లంగోని సావిత్రి మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి తాడెం అబ్బయ్య మాదిగ, నాయకులు పిల్లంగుల సాయమ్మ, ముంతాజ్ కళావతి, సవిత, సుమలత తదితరులు పాల్గొన్నారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్ అనుష్కు వినతి పత్రం అందించారు.

# సాందీపనిలో దిల్ రాజు సందడి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 18 (జనం సాక్షి)**కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సాందీపని డిగ్రీ కళాశాలలో గురువారం జరిగిన స్కిల్ ప్లస్ కార్యక్రమంలో సినీ నిర్మాత, లార్వెల్ ఫౌండర్ దిల్ రాజు పాల్గొని విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని, సంకల్పంతో ముందుకు వెళ్లాలని తెలుపుతూ త్వరలో సినీ రంగం వైపు అడుగులు వేయాలనుకుంటున్న విద్యార్థులకు లార్వెల్ కంపెనీ ద్వారా నిజామాబాద్ పరిధిలో ఎ1 మరియు వి ఎఫ్ ఎక్స్ పైన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. డిగ్రీ తో పాటు వివిధ మల్టీ నేషనల్ కంపెనీలలో ఉద్యోగాలను పొందిన విద్యార్థులను అభినందించారు.కార్యక్రమంలో దిల్ రాజు గారి భార్య లార్వెల్ కో- ఫౌండర్ వైగా రెడ్డి, వివిధ కంపెనీలకు చెందిన సీఈవోలు రక్షిత్ రెడ్డి, మనీష్, సాయి కిరణ్, దేశ్పాండే ఫౌండేషన్ ప్రతినిధులు శేఖర్, శ్రీకాంత్, సాందీపని కళాశాల డైరెక్టర్ ఆర్ హరిస్మరణ్రెడ్డి, ప్రిన్సిపల్ సాయిబాబు, ఉపన్యాసకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




## గాంధారిలో మహిళా అవగాహన సదస్సు
## జిల్లా జడ్జి నాగరాణి

**గాంధారి, సెప్టెంబర్ 18 జనం సాక్షి** కామారెడ్డి జిల్లా గాంధారి మండల కేంద్రంలో గురువారం మహిళా సాధికారితపై అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కామారెడ్డి జిల్లా జడ్జి నాగరాణి, మహిళలకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళలపై జరుగుతున్న అరాచకాలు, గృహహింస చట్టం, బాల్య వివాహాల నివారణ, ఫోక్సో చట్టం, సైబర్ నేరాలు, గుడ్ టచ్%-% బ్యాడ్ టచ్ వంటి అంశాలపై విపులంగా వివరించారు. మహిళా చట్టం పై అవగాహతో ముందుకు సాగితే సమాజంలో సమానత్వం సాధ్యమని జడ్జి నాగరాణి పేర్కొన్నారు. ఈకార్యక్రమాన్ని జిల్లా జండర్ స్పెషలిస్టులు తులసి, శారద, సమన్వయం చేయగా, స్థానిక తహసిల్దార్ రేణుక ఛాహన్, ఎంపీడీఓ రాజేశ్వర్, మండల సమైక్య అధికారులు, ఏపిఎం, సీసీలు, అకౌంటెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# మంగ్లూరు గ్రామంలో నీటి తిప్పలు

**నిజాంసాగర్ సెప్టెంబర్ 18 (జనంసాక్షి)**నిజం సాగర్ మండలంలోని మంగళూరు గ్రామంలో నీటి తిప్పలు తప్పడం లేదని గ్రామస్తులు వాపోయారు. గ్రామంలో మిషన్ భగీరథ నీరు పూర్తిగా రావడంలేదని గ్రామంలో గల నీటి ట్యాంకులు నిండిన కూడా లీకేజీల ద్వారా వృధాగా పోతున్నాయని గ్రామస్తులు తెలిపారు. ఈ విషయాన్ని పంచాయతీ కార్యదర్శికి తెలియజేసిన ఎలాంటి చర్యలు తీసుకోవట్లేదు అని గ్రామస్తులు తెలిపారు. ఇకనైనా స్పందించి నీటి తిప్పలను తప్పించి నీటి వసతి కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## చిత్రలేఖనంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం



**సుల్తానాబాద్,సెప్టెంబర్ 18(జనంసాక్షి) :** సేవా పక్వాడ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సుల్తానాబాద్ పట్టణంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలోని విద్యార్థులకు బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీచర్స్ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య హాజరై,ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నరేంద్ర మోడీ వికసిత్ భారత్ కార్యక్రమం ద్వారా 2047 నాటికి, భారతదేశాన్ని అగ్రగామిగా నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నారని, మోడీ నాయకత్వంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారతదేశం నాలుగో స్థానంలో నిలిచిందని తెలిపారు.విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై మక్కువ పెంచుకొని, క్రీడారంగంలో సైతం భారతదేశాన్ని నంబర్ వన్ స్థానంలో నిలిపి,తమ ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ,బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు, జిల్లా సేవ పక్వాడ అభియాన్ కన్వీనర్ నల్ల మనోహర్ రెడ్డి, కో కన్వీనర్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, మహిళా మోర్చా కన్వీనర్ నిర్మల, జిల్లా ఉపాధ్యక్షులు మహేందర్, రమేష్, జిల్లా కోశాధికారి రాజేంద్రప్రసాద్,బిజెపి నాయకులు కొమ్ము తిరుపతి, పవన్, సతీష్, శ్రీనివాస్, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించని అపార్ట్మెంట్ పై చర్యలు తీసుకోండి

### ఆర్మూర్ బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పూజ నరేందర్



**ఆర్మూర్,సెప్టెంబర్ 18(జనంసాక్షి):**ఆర్మూర్ పట్టణం లోని పెర్కిట్ లోని పాత నిమ్మల గార్డెన్ ఎదురుగా నిర్మిస్తున్న అపార్ట్మెంట్ పూర్తిగా అక్రమ కట్టడమని, అపార్ట్మెంట్ నిర్మాణానికి ఉండాల్సిన ఎలాంటి సౌకర్యాలు లేకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఆర్మూర్ బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పూజ నరేందర్ ఆర్మూరు మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదులోపేర్కొన్నారు.రియల్ ఎస్టేట్ వ్యాపారి శ్రీలక్ష్మి నర్సింహ ఇన్ఫ్రా తక్షణమే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు.ఎలాంటి డివియేషన్ లేకుండా, సెట్ బ్యాక్ లేకుండా నిర్మిస్తున్నారని తెలిపారు. ఫైర్ అండ్ సేఫ్టీ ప్రమాణాలు లేవని,ఏదైనా ప్రమాదం జరిగితే ఫైర్ జరిగితే బాధ్యులు ఎవరని ప్రశ్నించారు.అధికార పార్టీ,రాజకీయ ఒత్తిళ్ల అపార్ట్ మెంట్ నిర్మించే రియల్ ఎస్టేట్ వ్యాపారులను కాపాడుతున్నాయని వివరించారు.తక్షణమే అపార్ట్మెంటు పనులు నిలిపివేయాలని కోరారు.

## రాజన్న ఆలయ హుండీ ఆదాయం లెక్కింపు

### రూ.1 కోటి,21 లక్షల,70 వేల,150రూపాయలు



**వేములవాడ, సెప్టెంబర్ 18 (జనం సాక్షి)**వేములవాడ రాజన్న ఆలయంలో హుండీ లెక్కింపు నిర్వహించారు. 29 రోజులకు గాను రూ.1,21,70,150 ఆదాయం వచ్చిందని అధికారులు తెలిపారు. అలాగే మిశ్రమ బంగారం: 064 గ్రాముల 900 మిల్లీ గ్రాములు, మిశ్రమ వెండి: 7 కిలోల 300 గ్రాములు సమకూరినట్లు తెలిపారు. హుండీ లెక్కింపు నందు కార్యనిర్వహణాధికారి శ్రీమతి ఎల్ రమాదేవి , ఏసీ కార్యాలయ పరిశీలకులు శ్రీ సత్యనారాయణ , ఏ ఈ ఓ లు, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.ఎస్పీఎఫ్ , హెూమ్ గార్డు అవుట్సోర్సింగ్ సిబ్బంది భద్రతా ఏర్పాట్లు చూసారు. హుండీ కౌంటింగ్ నందు శివరామకృష్ణ భజన మండలి పాల్గొన్నారు.



## బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అవేర్నెస్ ప్రోగ్రాం

**రుద్రంగి సెప్టెంబర్ 18** రుద్రంగి మండల కేంద్రంలో గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లా బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ ఆధ్వర్యంలో స్థానిక ఆర్యవైశ్య భవనంలో ఖాతాదారులకు లోన్స్ మరియు బ్యాంకు లావాదేవీలపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ... తమ బ్యాంకు నుండి ఎటువంటి రుణాలైనా అంది స్తామని అట్టి రుణాలను సద్వినియోగం చేసుకొని యువత స్వయం ఉపాధి పై రాణించాలన్నారు అలాగే వారి బ్యాంకులో బంగారంపై కానీ క్రాప్ లోన్లు కానీ మరి ఏ ఇతర లోన్లైనా మిగతా బ్యాంకుల కంటే తక్కువ వడ్డీకి రుణాలు ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రుద్రంగి మానాల రైతులు గ్రామస్తులు నాయకులు పాల్గొన్నారు.

## ఎస్ఎంసి చైర్మెన్ పాఠశాలకు సౌండ్ బాక్స్ వితరణ



**సదాశివ నగర్ సెప్టెంబర్ 18 (జనం సాక్షి)** మండల ప్రాథమిక పాఠశాల మోడేగాం గ్రామ ంలో ఎస్ఎంసి మాజీ చైర్మన్ దాసరి నరసింలు పాఠశాలకు 12000/- వేల విలువైన టువంటి సౌండ్ బాక్స్ ను వితరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యా య బృందం మరియు గౌరవ మండల విద్యాధికారి య్యెసెప్ కలవరాలు కాంప్లెక్స్%ఎ.ఎ% విష్ణువర్ధన్ రెడ్డి దాసరి నరసింలును సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుకున్నటువంటి పాఠశాలకు ఈ విధంగా సహాయ సహకారాలు అందిస్తూ పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయన్న ఉపాధ్యాయులు బాల్ కిషన్ సత్యనారాయణ ప్రశాంతి ,శ్రీదేవి, ధరణి ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.ఎస్ఎంసి

## ఈ నెల 21న సీనియర్ ఎమ్మార్పీఎస్ సమావేశం



**పెద్దపల్లి,సెప్టెంబర్ 18(జనంసాక్షి) :** ఈనెల 21 న ఆదివారం మధ్యా హ్నం 12 గంటలకు పెద్దపల్లి ఎస్ఎస్ వంక్షన్ హాల్లో సీనియర్ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించనున్నట్లు రాష్ట్ర నాయకులు గొర్రె రాజయ్య, తోకల మల్లేష్, దాసరి ఎల్లయ్య, మాత ంగి గీత తెలిపారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సుదీర్ఘ కాలం పాటు ఎస్సీ వర్గీకరణ కోసం సాగిన ఉద్యమ ఫలితంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఎబిసిడి వర్గీకరణకు ఆమోదం తెలపడం, అమలుకు చర్యలు చేపట్టడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి, సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. సమావేశానికి దేవని సతీష్ మాదిగ, అల్లారం రత్నం హాజరవుతున్నట్లు చెప్పారు. ఈ సమావేశానికి పెద్ద సంఖ్యలో వివిధ రంగాల్లోని మాదిగ జాతి మేధా వులు, సంఘాల పెద్దసంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.

## రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ ఆధ్వర్యంలో మైక్ సెట్ వితరణ



**ఆర్మూర్, సెప్టెంబర్ 18 (జనంసాక్షి):**రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ ఆధ్వర్యంలో మంథని ప్రాథమిక పాఠశాలకు పాఠశాలకు అవసర నిమిత్తం గురువారం మైక్ సెట్ వితరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రోటరీ అధ్యక్షులు జక్కుల రాధా కిషన్, కార్యదర్శి ఖందేష్ సత్యం మాట్లాడుతూ గత సంవత్సరం పాఠశాలకు గ్రీన్ బోర్డులు అందించామని చెప్పారు.విద్యార్థులకు ఉపయోగపడే విధం గా ప్రతి సంవత్సరం సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి కోట నరేష్,మాజీ సెక్రటరీ రాస ఆనంద్,తులసి పట్వారీ,పాఠశాల ప్రధానోపా ధ్యా యులు బాలరాజు,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 'ఆది'కి ముఖ్యమంత్రి జన్మదిన శుభాకాంక్షలు

**వేములవాడ(జనంసాక్షి):**ప్రభుత్వ విప్, వేములవాడ నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ ఆది శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి వారికి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడటంలో భగవం తుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు.2 వీఎండీ

## ఘనంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలు



**వేములవాడ(జనంసాక్షి):** ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ సర్పంచ్ వడిజె మల్లయ్య ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ జన్మదిన సందర్భంగా వేములవాడ మున్సిపల్ పరిధిలోని 3 వార్డు అయ్యోరుపల్లి గ్రామంలో కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ వడిజె మల్లయ్య మాట్లాడుతూ ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అనునిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజల యోగక్షేమాలు తెలుసుకుంటూ ప్రజలతో ఉంటున్న ఆయన ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని అలాగే వేములవాడ నియోజకవర్గం అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళు తున్నందుకు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉల్లెందుల రఘుపతి, నవీన్, రాజు, రాజయ్య, మల్లీ, మల్లయ్య ,హనుమయ్య, అంజయ్య, రాజు, భీమ రావు, శ్రీనివాస్, వెంకటేష్, రాజు, గ్రామంలోని యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గర్రెపల్లి పాఠశాలలో ఏక్ భారత్, కార్యక్రమం

**సుల్తానాబాద్,సెప్టెంబర్ 18(జనంసాక్షి) :** గురువారం, గర్రెపల్లి, పాఠశాలలో " ఏక్ భారత్ శ్రేష్ భారత్' కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా హర్యానా రాష్ట్రానికి చెందిన జానపద గీతానికి విద్యార్థులు నృత్యప్రదర్శన చేశారు, హర్యానా రాష్ట్రానికి చెందిన వంటకాలను ప్రదర్శించి, అతిథులకు వడ్డించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రధానోపాధ్యాయురాలు,కవిత,విచ్చేశారు.గతంలో ఇక్కడ పని చేసి ప్రమోషన్ పై వెళ్ళిన ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు,బదిలీ పై వెళ్ళిన రవి ప్రసాద్ ను, శాలువాతో ఘనంగా సన్మానించారు.ఇట్టి కార్యక్ర మంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అశోక్ కుమార్, ఉపాధ్యా యులు శ్రీమతి జయప్రద, ఆరుణ, విద్యావాలంటీర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జాతీయ ప్రధాన రహదారిపై పశువులు.. పొంచి ఉన్న ప్రమాదం

**పెద్ద కొడప్గల్ సెప్టెంబర్ 18 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండలం మీదుగా వెళ్లే జాతీయ ప్రధాన ఎన్.హెచ్ 161 రహదారి ప్రమాదాలకు నిలయంగా మారింది. మండల పరిధిలోని బేగంపూర్ గ్రామ గేటు నుంచి తక్కడపల్లి గ్రామ గేటు వరకు గల జాతీయ ప్రధాన రహదారిపై నిత్యం పశువులు దర్శనమిస్తున్నాయి. వాహనాల ప్రయాణ సమయంలో పశువులు ఒక్కసారిగా రహదారిపైకి రావడంతో ప్రమాదం జరిగే అవకాశం ఉందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# కేసీఆర్ పాలనలో రాష్ట్రం అవినీతిమయం

వాటిని పకడ్బందీగా అసెంబ్లీ దగ్గర్లో సిసిఎస్ లో ఒక రూమ్ నెంబర్ లో ఆ నాణేలను పరీక్ష చేయించారన్నారు. వాటిని ప్రభుత్వ ఖజానాకు కాకుండా కెసిఆర్ ఫాం హౌస్ కు, అక్కడి నుండి ఇతర రాష్ట్రాలకు తరలించారని, ఈ తవ్వకాలు జరిపిన వారిని సాక్షాలు లేకుండా చంపేసి ఎక్కడ పెట్టినారో కేటీఆర్ కు తెలుసన్నది వాస్తవం కాదా.. వీటిపై కూడా విచారణ జరుగుతుందన్నారు.

**కేటీఆర్ కు జీవితం కాలమంతా తీహార్ జైలు లో చిప్ప కూడు తినిపిస్తాం..**

ఈ బంగారం పంపకాలలో తేడా రావడంతోనే కవిత బయటికి వచ్చి వాస్తవాలు వెలుగులోకి తెచ్చిందని, బిఆర్ఎస్ మూడో సారి అధికారంలోకి వస్తె ఈ రాష్ట్రాన్ని అమ్మేసే వాళ్ళని, ఉత్తర ప్రదేశ్, బీహార్, మహారాష్ట్ర, గుజరాత్, పంజాబ్ రాష్ట్రాలకు ఎన్నికల ఖర్చుల కోసం కెసిఆర్ పంపిన సొమ్ము తెలంగాణ ప్రజలది కాదా.. ఆ హక్కు వారికి ఎవరు ఇచ్చారు. ఇంకా ఏ ముఖం పెట్టుకొని మళ్ళీ అధికారంలోకి వస్తారని కేటీఆర్ అంటున్నారని, త్వరలోనే కేసీఆర్ కుటుంబాన్ని ఈ రాష్ట్ర ప్రజలు తన్ని తరిమేస్తారని పిసిసి ప్రధాన కార్యదర్శి గజ్జెల కాంతం మండిపడ్డారు. ఈ సమావేశంలో నాయకులు ఎర్ర శ్రీనివాస్, క్యాదాషి ప్రభాకర్, సముద్రాల అజయ్, గజ్జెల ఆనందరావు, నీరుకుళ్ళ అనిల్, గడ్డం నాగరాజు, గుంటుకు రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడి టీచర్లకు ముగిసిన శిక్షణ

బోధన్, సెప్టెంబర్ 18 ( జనంసాక్షి ) :

మహిళ శిశు దివ్యాంగుల, వయోవృద్ధుల శాఖ ఐసిడిఎస్ బోధన్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో పోషన్ బి పడాయి బి అనే అంశంపై మూడు రోజుల శిక్షణ కార్యక్రమం గురువారంతో ముగిసింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పోషణ్ మాసం కార్యక్రమాలను లాంచ్ చేసిన వీడియోని సూపర్వైజర్స్, అంగన్వాడి టీచర్లకు ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బోధన్ సిడిపిఓ పద్మ, అబ్జర్వర్ గోపాలకృష్ణ, కోఆర్డినేటర్ స్వప్న, ఐసిపిఎస్ సాయిలుతో పాటు సూపర్వైజర్లు అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ మహిళా కళాశాలలో నెలసరి ఆరోగ్య పరిశుభ్రత అవగాహన కార్యక్రమం

**ముఖ్య అతిధిగా హాజరైన "రెనే హాస్పిటల్ ఎం.డి. డాక్టర్. బంగారి రజిని ప్రియదర్శిని"**

**కరీంనగర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 18 (జనంసాక్షి):**

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని అల్ఫోర్స్ ఉమెన్స్ డిగ్రీ, పీజీ కాలేజ్ లో ఉమెన్స్ ఎంపవర్మెంట్ క్లబ్ ఆర్గనైజర్ల ఆధ్వర్యంలో "మాసిక శుద్ధి, పిసిఒఎస్ " పై అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమాన్ని కళాశాల కరస్పాండెంట్ వి. రవీందర్ రెడ్డి, ముఖ్య అతిధిగా హాజరైన 'రెనే పర్టిలిటి హాస్పిటల్ ఎం.డి. డాక్టర్ బంగారి రజిని ప్రియదర్శిని' తో జ్యోతి ప్రజ్వలన చేసి లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అల్ఫోర్స్ ఉమెన్స్ కాలేజ్ చైర్మన్ వి.రవిందర్ రెడ్డి తమ విద్యార్థులు వారి నెలసరి పరిశుభ్రత ఆరోగ్య విధివిధానాలను తెలుసుకోవాలన్న సదుద్దేశంతో డా. బంగారి రజినీ ప్రియదర్శిని ని ఆహ్వానించి, అవగాహన ను నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా డాక్టర్ బంగారి రజని ప్రియదర్శిని (ఎం.ఎస్.ఒబిజి) ఎఆర్టి, స్పెషలిస్ట్ క్లీవ్ల్యాండ్ అక్రిడిటేషన్, యుఎస్ఎ, వ్యవస్థాపకురాలు రజని ఫెర్టిలిటీ సెంటర్, సీనియర్ కన్సల్టెంట్ ఒబిజి వైఎన్ మేనేజింగ్ డైరెక్టర్ రెనే హాస్పిటల్స్, హాజరై విద్యార్థినులకు



విలువైన సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా "రెనే హాస్పిటల్ ఎం.డి. డాక్టర్. బంగారి రజిని ప్రియదర్శిని"మాట్లాడుతూ... వ్యక్తిగత పరిశుభ్రత పట్ల ప్రతి ఒక్కరు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ముఖ్యంగా అనియమిత, రుతుక్రమం ఉన్నవారు తప్పనిసరిగా వైద్యుడిని సంప్రదించాలని సూచించారు. నాణ్యమైన ఉత్పత్తులు వాడడం, ప్రతి 4 నుండి 6 గంటలకు ఒకసారి ప్యాడ్ మార్చడం అలవాటు చేసుకోవాలని, వాడిన ప్యాడ్స్ను ఫ్లష్ చేయరాదని తెలిపారు. అలాగే కఠినమైన సబ్బులు ఉపయోగించకుండా మైల్డ్ సోప్ వాడాలని, ప్రతిరోజు తగినంత నీరు తాగుతూ, సరైన ఆహారపు అలవాట్లు పాటించాలని సూచించారు. అదనంగా, కాటన్ శానిటరీ ప్యాడ్స్తో పాటు కాటన్ లోదుస్తులు ధరించడం ఆరోగ్య పరిరక్షణకు ఎంతో ఉపయోగకరమని విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమానికి కళాశాల కరస్పాండెంట్ వి. రవీందర్ రెడ్డి ముఖ్య వక్త బంగారి రజినీ ప్రదర్శన తోపాటు ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, ఉమెన్స్ ఎంపవర్మెంట్ క్లబ్ ఆర్గనైజర్స్, కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.



# నాగిరెడ్డిపేట గ్రామంలో స్వస్త్ నారి సాక్షాత్ పరివార్ అభియాన్ కార్యక్రమం

**నాగిరెడ్డిపేట్,సెప్టెంబర్ 18 జనం సాక్షి...**

స్వస్ నారి సాక్షాత్ పరివర్ అభియాన్లో భాగంగా మండలంలోని నాగిరెడ్డిపేట గ్రామంలో హనుమాన్ మందిరం దగ్గర మహిళల కోసం హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది.ఇట్టి క్యాంపుకు ఆర్థోపెడిక్ స్పెషలిస్ట్ ఎం.అశోక్ కుమార్ డాక్టర్ సిహెచ్సి ఎల్లారెడ్డి రావడం జరిగిందని స్థానిక ఆరోగ్యం ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి సృజన్ కుమార్ తెలిపారు.వారికి బీపీ,షుగర్, మరియు వివిధ పరీక్షలు చేసి మందులను అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి సృజన్ కుమార్,ఆయుష్ డాక్టర్ దీప ఎంపీడీవో లలిత కుమారి,డిప్యూటీ తాసిల్దార్ రాజేశ్వర్,ఎంపీవో ప్రభాకర్ చారి,ఎస్సై భార్గవ్ గౌడ్,సూపర్వైజర్ సునంద, మనెమ్మ,డీఈవో బాలకృష్ణ, మెయిల్ వర్కర్ మురళి,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# జక్కపూర్ అటవీ శివారులో యువతీ శవం లభ్యం

నిజంసాగర్ సెప్టెంబర్ 18 (జనంసాక్షి)

నిజాంసాగర్ మండలంలోని జక్కాపూర్ గ్రామ అటవీసి వారిలో గుర్తుతెలియని యువతి మృతదేహం గుర్తించినట్లు నిజం సాగర్ ఎస్సై శివకుమార్ తెలిపారు వివరాల ప్రకారం జక్కాపూర్ అటవీసివారిలోని ట్రెంచ్ లైన్ లో సుమారుగా 18 సంవత్సరాల యువతి శవం లభ్యమైందన్నారు. యువతి మృతదేహంపై మెరూన్ కలర్ ప్యాంటు, బ్లూ కలర్ టాప్ పైన రెడ్ కలర్ ఫ్లవర్స్, బూడిద రంగు శాలువా ఉన్నాయని తెలిపారు. మృతురాలి ఎత్తు 5 అడుగులు ఉంటుందని అన్నారు. రెండు కార్లకు పట్టీలు నడుముకు కాళ్లకు నలుపు రంగు దారం ఉన్నాయని తెలిపారు. ఆచూకీ తెలిసినవారు నిజాంసాగర్ పోలీస్ స్టేషన్లో గల. 8712686172,8712666221. ఫోన్ నెంబర్లకు తెలియజేయాలని సూచించారు.



# సీఎం,ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

జనంసాక్షి.గంగాధర మండలం.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం చేశారు.చొప్పదండి మండలంలోని ఆర్నకొండ నుండి మల్యాల మండల కేంద్రము వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం రూ. 50 కోట్లు మంజూరు చేసిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.గురువారం మండలంలోని భూరుగుపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు సాగి అజయ్ రావు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి.ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం చేసి మాట్లాడుతూ ఆర్నకొండ నుండి మల్యాల వరకు వెళ్లే రోడ్డుపై గుంతలు పడి ప్రయాణికులకు తరచుగా ప్రమాదాలు జరిగి ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నియోజకవర్గంలోని రోడ్లపై ప్రత్యేక దృష్టి పెట్టి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా ఆర్నకొండ నుండి మల్యాల వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్టు తెలిపారు.రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి.ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు.మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్.బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దుబ్బాసి బుచ్చయ్య,రామిడి రాజిరెడ్డి. భూరుగు గంగన్న.రోమాల రమేష్,దోర్నాల శ్రీనివాస్ రెడ్డి.భాస్కర్.మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గరిగంటి కరుణాకర్.మల్లేశం.పడితపల్లి కిషన్. గునుకొండ బాబు.అట్ల శేఖర్ రెడ్డి,గుజ్జుల బాపు రెడ్డి,అశోక్. బెజ్జంకి కళ్యాణ్, వినోద్, తిరుపతి గౌడ్, శ్రీనివాస్,అంజయ్య,జాని, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

